నూతన గృహప్రవేశ హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

తొలి సమయం శ్రీరంగాపూర్ మార్చి 31

శ్రీరంగాపురం మండల కేంద్రానికి చెందిన చీర్ల శివ సాగర్ నూతన గృహప్రవేశం పెబ్బేరు మునిసిపాలిటీ పరిధిలోని జర్నలిస్టు కాలనీలో సోమవారం రోజు జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి నివాసానికి ప్రత్యేకంగా వెళ్లి వారి కుటుంబ సభ్యులకు నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. వారి కుటుంబం ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పెబ్బేరు శ్రీరంగాపురం మండలాల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తిని తెలంగాణ ఆపేసిన ఏపి కొనసాగిస్తుంది అన్న జూపల్లి

తొలి సమయం, వనపర్తి మార్చ్ 31

శ్రీశైలం రిజర్వాయర్‌లో కనిష్ట నీటి మట్టం స్థాయి 834 అడుగులకు చేరుకున్నప్పుడు విద్యుత్ ఉత్పత్తి చేపట్టకూ డదనే స్పష్టమైన నిబంధనలు ఉన్నాయని మంత్రి జూపల్లి కృష్ణారావు గుర్తుచేశారు. ఈ నిబంధనలను తుంగలో తొక్కి, తెలంగాణ సాగు, తాగునీటి అవసరాలను ఏమాత్రం పట్టించుకోకుండా ఏపీ సర్కార్ అన్యాయంగా నీటిని తోడేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు విన్నవించినా ఏపీ ప్రభుత్వం తన మొండివైఖరిని వీడలేదు అని ఆయన ధ్వజమెత్తారు. ఉమ్మడి పాలమూరు జిల్లా రైతాంగం, కృష్ణా పరివాహక ప్రాంత ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు శ్రీశైలం వద్ద వంటా-వార్పు కార్యక్రమానికి పిలుపునిచ్చామని మంత్రి తెలిపారు. తమ హెచ్చరికల తీవ్రతను గమనించిన తర్వాతే ఏపీ ప్రభుత్వం దిగివచ్చి విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేసింది అని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని జూపల్లి పునరుద్ఘాటించారు. పాలమూరు జిల్లాకు అన్యాయం జరిగితే రైతు పక్షాన నిలబడి ప్రభుత్వం పోరాడతా మన్నారు. ఏపీ ప్రభుత్వం భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని తేల్చి చెప్పారు.

ఘనంగా సన్మానించిన శేరుపల్లి కాంగ్రెస్ నాయకులు



తొలి సమయం శ్రీరంగాపూర్ మార్చి 31

నూతనంగా ఎన్నికైన వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీగా శ్రీ రెడ్డి చర్ల శ్రీహరి రాజును. శేరుపల్లి కాంగ్రెస్ నాయకులు కురుమన్న,వెంకటేష్ సాగర్, పరమేష్, శేఖర్, రవీందర్ గౌడ్ సన్మానించడం జరిగింది.

నూతన గృహప్రవేశ హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

తొలి సమయం శ్రీరంగాపూర్ మార్చి 31

శ్రీరంగాపురం మండల కేంద్రానికి చెందిన చీర్ల శివ సాగర్ నూతన గృహప్రవేశం పెబ్బేరు మునిసిపాలిటీ పరిధిలోని జర్నలిస్టు కాలనీలో సోమవారం రోజు జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి నివాసానికి ప్రత్యేకంగా వెళ్లి వారి కుటుంబ సభ్యులకు నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. వారి కుటుంబం ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పెబ్బేరు శ్రీరంగాపురం మండలాల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వనపర్తి మున్సిపల్ కౌన్సిల్ రూ.55.31 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం

పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

తొలి సమయం, వనపర్తి మార్చ్ 31

మున్సిపాలిటీ పరిధిలో అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ మాధవి అధ్యక్షతన జరిగిన సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్ ఖీమ్య నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వనపర్తి మున్సిపాలిటీ 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.55.31 కోట్ల సవరించిన వార్షిక బడ్జెట్‌కు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు బడ్జెట్ వివరాలను సభకు వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.53.85 కోట్లుగా ఉన్న సవరించిన బడ్జెట్‌ను 2026-27కు రూ.55.31 కోట్లుగా అంచనా వేశారు. ఇందులో ప్లాన్, నాన్ ప్లాన్ గ్రాంట్లు సహా వివిధ వనరుల నుంచి ఆదాయం సమకూరనున్నట్లు తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.36.46 కోట్లు ఆదాయం లభించగా, అందులో రూ.28.03 కోట్లు అభివృద్ధి పనులకు ఖర్చు చేసినట్లు తెలిపారు. మిగిలిన రూ.8.43 కోట్లు ప్రస్తుత సంవత్సరానికి ఓపెనింగ్ బ్యాలెన్స్ గా చూపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీ అభివృద్ధి పరంగా వెనుకబడిందని, ప్రజలు నమ్మకంతో ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది పనితీరును మెరుగు పరుచుకొని నిబద్ధతతో పనిచేయాలని హెచ్చరించారు. అమృత్ 2.0 పనులు, వీధిదీపాలు, సీసీ కెమెరాలు, పార్కులు, మిషన్ భగీరథ, శ్మశాన వాటికలు, డంపింగ్ యార్డు వంటి అంశాలపై పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో రోడ్ల పైన వ్యాపారం చేసే వారిని సమీకృత మార్కెట్‌కు తరలించాలని ఎమ్మెల్యే సూచించారు. చైర్‌పర్సన్ మాధవి మాట్లాడుతూ అన్ని వార్డులకు సమానంగా నిధులు కేటాయించి, ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యం ఇచ్చి మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్య నాయక్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి స్వంత ఆదాయం కీలకమని, ప్రాపర్టీ ట్యాక్స్ ను వంద శాతం వసూలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పాలమూరు, నల్లగొండ, రంగారెడ్డిలకు కృష్ణా జలాలే శరణ్యం



తొలి సమయం, వనపర్తి మార్చ్ 31

సాగునీటి రంగంలో తెలంగాణకు అన్యాయం చేసింది కాంగ్రెస్ కేసీఆర్ నాయకత్వంలో అన్యాయా నికి వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ సాధించుకున్నాం. తెలంగాణ నీటిని ఆంధ్రాకు వదిలిపెట్టి రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లించుకుంటు న్నాడు. రాష్ట్ర విభజన నేపథ్యంలో తాత్కాలిక ఒప్పందంలో కృష్ణా జలాల్లో కేంద్రం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రా వ్యవహరిస్తున్నది. ఎలాంటి ఇండెంట్లు లేకుండా ఆంధ్రాకు నీటిని తరలిస్తు న్నారు తెలంగాణ ప్రభుత్వం చోద్యం చూస్తున్నది. గత రెండేళ్లలో ఏపీ అతి ఎక్కువగా నీళ్లను తరలిస్తే, తెలంగాణ అతి తక్కువగా వాడుకున్నది. అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటుకు ఎందుకు డిమాండ్ చేయడం లేదు నల్లగొండ, పాలమూరు జిల్లాలో పంటలు చేతికి వచ్చే దశలో ఉన్నాయి .. నోటికాడికి వచ్చే బుక్క నేలపాలవుతుంది రైతుల కష్టార్జితం నాశనం అవుతుంది. సర్కార్ నడుపుతున్నారా ? సర్కస్ నడుపుతారా ?కేంద్రం పరిధిలో ఉన్న కేఆర్ఎంబీ తెలంగాణకు చేస్తున్న అన్యాయం గురించి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఒక్కనాడు కూడా ఎందుకు ప్రశ్నించరు ?తెలంగాణకు సాగునీటిలో జరుగుతున్న అన్యాయం మీద ఒక్కనాడు ఎందుకు అడగరు. ఏపీ ప్రభుత్వం ఇంటర్ బేసిన్ ట్రాన్స్ ఫర్ కు వ్యతిరేకంగా కృష్ణా బేసిన్ లో లేని హంద్రి నీవా, పెన్నా బేసిన్ , గాలేరు నగరి కి తరలిస్తున్నది. ఇప్పుడు బనకచర్లతో ముందుకు గోదావరి జలాలు కృష్ణాకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఏడాది దాదాపు 45 రోజులు ఆలస్యంగా ఎత్తిపోతల పంపులు ప్రారంభించారుఈ ఏడాది అత్యధికంగా కృష్ణా నదికి వరదలు వచ్చాయి సాగునీరు ఎత్తిపోసుకోక పోవడమే కాకుండా.. ఏపీ జలదోపిడీని నిరోధించలేక పోయారు రెండు వారాల ముందే హెచ్చరించినా ఈ ప్రభుత్వం మేలు కోలేదుసాగునీటి దోపిడీని అడ్డుకోకుండా ఇప్పుడు పంటలు ఎండిపోయే ఉన్నప్పుడు ఇప్పుడు శ్రీశైలం వద్ద తీరిగ్గా ధర్నా చేస్తున్నారుఎస్సెల్బీసి కూలిపోతే కనీసం అందులో ఇరుక్కున్న శవాలను బయటకు తీయలేదు వట్టెం పంప్ హౌస్ నీట మునిగితే ఒక్క రోజు కూడా వెళ్లి పరిశీలించలేదు. వట్టెం పంప్ హౌస్ పర్యటన పెట్టుకున్న నీటిపారుదల శాఖ మంత్రి అక్కడి వరకు రాకుండా మధ్యలోనే వెళ్లిపోయారు 10 శాతం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులను ఆరు నెలల్లో రూ.1200 కోట్లతో పూర్తి చేసి ఉంటే నేడు జిల్లాలోని రిజర్వాయర్లు నింపుకునే అవకాశం ఉండేదినీళ్లు మలుపుకునే చేతగాక, వెళ్లిపోయిన నీళ్ల కోసం శ్రీశైలం డ్యాం వద్ద ధర్నా చేస్తున్నారుమీకు దమ్ముంటే, మీకు ప్రజలు, రైతుల ప్రయోజనాలు ముఖ్యం అనుకుంటే, మీకు పదవీలాలస లేకుంటే మిగిలిపోయిన పాలమూరు పనులు చేపట్టాలని రేవంత్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేయాలి .. లేదంటే పదవులు వదులు కోవాలి పాలమూరు బిడ్డ అని చెప్పుకునే రేవంత్ ను పనులు ఎందుకు చేయడం లేదు, తట్టెడు మట్టి ఎందుకు తీయలేదని నిలదీయాలి.సీఎంకు, మీకు పెళ్లిళ్లు, పేరంటాలు, ఢిల్లీ ప్రయాణాలు తప్ప ఏపీకి వెళ్లి ఎందుకు ప్రశ్నించలేదుఅపెక్స్ కౌన్సిల్ సమావేశం కోసం డిమాండ్ చేసేందుకు ఢిల్లీకి ఎందుకు వెళ్లలేదు చేతులు కాలినంక ఆకులు పట్టుకున్నట్లు ఇప్పుడు ధర్నా పేరుతో షో చేస్తున్నారు కేఎల్ఐ ఎత్తిపోతలను సక్రమంగా వాడితే 5 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. రిపేరులో ఉన్న రెండు పంపుల మరమ్మ తులకు రూ.10 కోట్లు ఇవ్వకుండా రెండేళ్లుగా పెండింగులో పెట్టారు .. 5 పంపులు నడిపితే సమృద్ధిగా నీరు వాడుకోవచ్చు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా భీమా, జూరాల ఆయకట్టుకు కూడా వాడుకునేలా డిజైన్ చేశారుకాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కాల్వలు రద్దు చేసి నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతలను తీసుకు వచ్చారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా కొడంగల్, నారాయణపేట ప్రాంతాల్లో లక్ష 30 వేల ఎకరాలకు రెండు పంటలకు సాగునీరు ఇచ్చేందుకు కేసీఆర్ డిజైన్ చేస్తే .. రేవంత్ రెడ్డి 60 వేల ఎకరాలకు ఒక్క పంటకు నీటికి తెచ్చేలా డిజైన్ చేశారు. ఉన్న నీళ్లను వాడుకో కుండా, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పూర్తి చేయకుండా పాలమూరు, నల్లగొండ, రంగారెడ్డి రైతులకు ఈ సర్కారు తీవ్ర అన్యాయం చేశారు. పాలమూరు డీపీఆర్ వెనక్కి పంపి రెండేళ్లయినా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఆంధ్రాలో గురువు, తెలంగాణలో శిష్యుడు సీఎంలుగా ఉన్నారు. శిష్యుడికి సలహాదారు ఆంధ్రా నుండి వచ్చిన ఆదిత్యనాథ్ దాస్ ఇక జెన్ కో, రెడ్కో ట్రాన్స్ కో కు కూడా ఆంధ్రా అధికారులను తీసుకువచ్చి వారికింద తెలంగాణ ఉద్యోగులను పనిచేయిస్తున్న దుస్థితి నెలకొంది. పాలమూరు అవసరాల కోసం 55 ఏళ్ల కాలంలో కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టుల్లో కనీసం 20 నుండి 25 టీఎంసీలకు సరిపడా రిజర్వాయర్లు నిర్మించలేదు35 లక్షల ఎకరాల సాగుభూమి ఉన్న పాలమూరుకు కాంగ్రెస్ చేసిన పాపం ఇది పాలమూరు ఎత్తిపోతల కింద కేసీఆర్ 70 టీఎంసీల సామర్థ్యం ఉన్న రిజర్వాయర్లు నిర్మించారు పనికిరాదన్న పాలమూరు ఎత్తిపోతలకు రేవంత్ రెడ్డి తన మామ జైపాల్ రెడ్డి పేరు పెట్టుకున్నాడు .. దాని నుండి చేపట్టనున్న రూ.1800 కోట్ల డిండి పనులు రేవంత్ తమ బావమరిదికి ఇచ్చుకున్నాడుతెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ప్రాజెక్టు దగ్గర ధర్నా చేయడం విచిత్రం చేతనైతే ఢిల్లీలో, అమరావతిలో ధర్నా చేయండి .. ఇక్కడ డ్రామాలు ఆపండి పాలమూరు రంగారెడ్డి పనులను వెంటనే పూర్తి చేయాలి తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, హాజరైన బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్యే విజయుడు, మాజీ ఎమ్మెల్యేలు బీరం హర్షవర్ధన్ రెడ్డి, మర్రి జనార్దన్ రెడ్డి, ఆల వెంకటేశ్వరరెడ్డి

భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా క్విజ్ పోటీలు

- విద్యార్థులకు క్రమశిక్షణ,

దేశభక్తి అవసరం: పి. వై. ఎల్

తొలి సమయం,కొమరారం;మార్చి, 31

కొమరారం హైస్కూల్‌లో షహీద్ భగత్ సింగ్, రాజాగురు, సుఖదేవ్‌ల 95వ వర్ధంతి సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. మార్చి 23 నుంచి 30 వరకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. పి .వై.ఎల్.ఇల్లందు మండల కమిటీ సభ్యుడు బానోత్ మాలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ళ రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యుడు వాంకుడోతూ మోతిలాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ, దేశభక్తి అత్యవసరమని, విద్యార్థి దశ నుంచే ప్రశ్నించే, పరిశోధించే తత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే భగత్ సింగ్ వంటి విప్లవవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, విద్యార్థులు సమాజ సమస్యలపై చైతన్యంతో ఉండాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత విద్యా వ్యవస్థలో లోపాలను ప్రస్తావిస్తూ, ప్రభుత్వ విద్యకు తగిన నిధులు కేటాయించాలని, ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. క్విజ్ పోటీల్లో విజేతలకు డిక్షనరీలు, జీకే, స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పి .వై.ఎల్.మరియు న్యూడెమోక్రసీ నాయకులు బహుమతులుగా అందజేశారు. కార్యక్రమంలో కళాకారుడు తేజవత్ శంకర్ పాట ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఖబడ్దార్ బిఆర్ఎస్ నాయకుల్లారా

ప్రజానాయకుడు పొంగులేటి పై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు

నోరు అదుపులో పెట్టుకోక పోతే ఇళ్లను ముట్టడి చేస్తాం

రేగళ్ల పెద్దతండా సర్పంచ్ లావుడ్య పూర్ణ

తొలిసమయం, కొత్తగూడెం, మార్చి 31 :

వట్టినాగులపల్లి సర్వే నెంబర్ 245 వ్యవసాయ భూమిలో జరుగుతున్న భూ వివాదానికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, వారి కుమారుడు హర్షవర్ధన్ రెడ్డి కి ఎలాంటి సంబంధం లేదని, రాఘవ కన్స్ట్రక్షన్స్ కు తాము ఏలాంటి డెవలప్మెంట్ అగ్రిమెంట్ చేయలేదని వట్టినాగులపల్లి యజమానులు స్పష్టంగా చెప్తున్నప్పటికీ బిఆర్ఎస్ నాయకులు కావాలనే విషప్రచారం చేస్తుండంపై రేగళ్ల పెద్ద తండా సర్పంచ్ లావుడ్య పూర్ణ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలను చర్చించాల్సిన ప్రజా ప్రతినిధులు, చిల్లర వ్యక్తుల్లాగా ప్రవర్తిస్తు కేవలం కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బ తీసేలా తప్పుడు ప్రచారం చేయడం మాజీ మంత్రులు కేటిఆర్, హరీష్ రావు ల అవగాహనా రాహిత్యానికి నిదర్శనం అన్నారు. అనవసర వివాదంలో మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ని, రాఘవ కన్స్ట్రక్షన్స్ ని లాగి నిందారోపణలు చేస్తే బిఆర్ఎస్ నేతల ఇళ్లను ముట్టడి చేస్తామని హెచ్చరించారు.